


నేటి రాష్ట్ర బడ్జెట్‌పై ఉమ్మడి జిల్లా వాసుల ఆశలు

ఓరుగల్లుకు వరాలిచ్చేనా?

- సాగునీటి పథకాలకు ప్రాధాన్యం కోసం ఎదురుచూపు
- దేవాదుల సహా చిన్న, మధ్యతరహా ప్రాజెక్టులకు నిధులిచ్చే అవకాశం
- కాంగ్రెస్ సర్కారు తొలి పద్దుపై ప్రజల్లో ఆసక్తి



(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

రాష్ట్ర ఆవిర్భావం జరిగిన తర్వాత తొలిసారి అధిరంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు ప్రవేశపెట్టబోతున్న తొలిబడ్జెట్‌పై ఓరుగల్లు వాసులు గంపెడాశలు పెట్టుకున్నారు. వరంగల్ జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా పర్యటించటంతో పాటు ఉమ్మడిజిల్లా, వరంగల్ నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధికి సంబంధించి అనేక హామీలు ఇచ్చారు. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట మేరకు గురువారం డిప్యూటీసీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో వరాలు కురిపిస్తారని, ఫలితంగా వరంగల్ మహానగరంతో పాటు మారుమూల ప్రాంతాలు అభివృద్ధిలో పరుగులు పెడతాయన్న ఆశతో ఉన్నారు. ఇక ఉమ్మడి వరంగల్ నుంచి 11మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండటం.. వారిలో కొండా సురేఖ, ధనసరి సీతక్క మంత్రులుగా ఉన్న నేపథ్యంలో ఉమ్మడిజిల్లాకు ప్రాధాన్యం దక్కుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే మంత్రులు, ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాల్లో అభివృద్ధికి కావాల్సిన నిధులపై ప్రభుత్వానికి నివేదికలు కూడా ఇచ్చారు. దీంతో బడ్జెట్‌లో పరిశ్రమలు, విద్యాభివృద్ధి కార్యక్రమాలతో పాటు సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం దక్కబోతోందని ఎదురుచూస్తున్నారు.

నగరంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీపై ఆశలు..

వరంగల్ నగర వాసులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య డ్రెయినేజీ. నాలాలన్నీ ఆక్రమణలకు గురి కావటంతో నగరంలో మురుగునీరు కాలనీలను ముంచెత్తుతోంది. వర్షాకాలమైతే కాలనీలన్నీ చెరువులను తలపిస్తాయి. 10లక్షలకు పైగా జనాభా, 1,500లకు పైగా కాలనీలు ఉన్నా మురుగు నీటి పారుదల వ్యవస్థ సక్రమంగా లేకపోవటంతో ఏటా వానాకాలంలో లోతట్టు ప్రాంతాలు మునుగుతున్నాయి. భారీ నిర్మాణాలతో నగరం కాంక్రీట్ జంగల్‌గా మారిపోగా.. అడ్డదిడ్డంగా నిర్మించిన ఇళ్లతో నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేకపోవటంతో కష్టాలు తప్పటం లేదు. ఈ కష్టాలకు చెక్‌పెట్టేందుకు అండర్ గ్రౌండ్ డ్రెయినేజీని నిర్మిస్తామని పార్లమెంట్ ఎన్నికల సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఇటీవల జరిగిన వరంగల్ అభివృద్ధి సమీక్షలోనూ చర్చించిన ఆయన డీపీఆర్‌ను రూపొందించి పంపించాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో సుమారు రూ.2వేల కోట్ల అంచనాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లాయని, దీంతో ఈ బడ్జెట్‌లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీకి నిధులు వస్తాయన్న ఆశతో నగరవాసులున్నారు.



ప్రత్యేక ప్యాకేజీపై భారీ ఆశలు

ఈ బడ్జెట్‌లో వరంగల్ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటిస్తుందనే ఆశతో ప్రజలున్నారు. 2016-17లో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం వరంగల్‌కు ప్రత్యేక ప్యాకేజీ కింద రూ.250కోట్లు కేటాయించింది. ఈ నిధులతో నగరంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రతి ఏటా ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని ప్రకటించిన గత ప్రభుత్వం ఆ తరువాత చేతులెత్తేసింది. హైదరాబాద్ తరువాత అతిపెద్ద నగరంగా ఉన్న వరంగల్ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టింది. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి హైదరాబాద్‌కు దీటుగా వరంగల్‌ను తీర్చిదిద్దాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో వరంగల్‌కు ప్రత్యేక ప్యాకేజీ దక్కుతుందని భావిస్తున్నారు.



లెదర్ పార్కుకు నిధులొచ్చేనా?

చర్మకారులు, నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు జనగామ జిల్లా స్టేషన్‌ఘనపూర్ కేంద్రంలోని శివునిపల్లిలో 117 ఎకరాల్లో రూ.275కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో లెదర్ పార్కును నిర్మించాలని ప్రతిపాదనలు చేసినా అవి అటకెక్కడంతో 2002లో టీడీపీ ప్రభుత్వం 25ఎకరాల్లో మినీ లెదర్ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేసి.. సుమారు రూ.10కోట్ల నిధులు కేటాయించారు. తొలి విడతలో స్థానికంగా ఆసక్తి ఉన్న 50మందికి చెన్నై లో చెప్పులు తయారు చేయటం, లెదర్ బ్యాగులు, ఇతర లెదర్ ఉత్పత్తుల తయారీపై శిక్షణ కూడా ఇప్పించారు. 2003 లో రూ.10లక్షలతో లెదర్ పరిశ్రమ కోసం ఓ భవనం కూడా నిర్మించారు. మరో రెండు విడతల్లో 120మందికిపైగా శిక్షణ ఇచ్చా రు. అయినా ఇప్పటి వరకు లెదర్ పార్కుకు మోక్షం లేదు. ఇటీవల స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి లెదర్ పార్కు అభివృద్ధిపై సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ బడ్జెట్‌లో లెదర్ పార్కుకు మోక్షం లభిస్తుందనే ఆశతో స్థానికులున్నారు.

ఉమ్మడి జిల్లా వాసులు కోరుకుంటున్న వాటిలో ప్రధానమైనవి..

- వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి నిధులు
- కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు అభివృద్ధికి చర్యలు
- గ్రేటర్ వరంగల్‌లో ఐటీ టవర్స్ నిర్మాణానికి కేటాయింపులు
- స్టేషన్‌ఘన్‌పూర్‌లో లెదర్‌పార్కు ఏర్పాటులో కదలిక
- మానుకోటలో ఉద్యానశాఖ యూనివర్సిటీ ఏర్పాటు
- జనగామ జిల్లా కల్లెం టెక్స్‌టైల్ పార్కు
- జయశంకర్ భూపాలపల్లిలో మైనింగ్, ఇంజనీరింగ్ కళాశాల నెలకొల్పడంపై ప్రకటన
- యూనెస్కో గుర్తింపు ఉన్న రామప్ప ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయింపు

కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు నిధులు..

వరంగల్ జిల్లా గీసుగొండ మండలం శాయంపేజ శివారులో 1,350 ఎకరాల్లో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు (కేఎంటీపీ) పూర్తయితే ప్రత్యక్షంగా, పరోక్షంగా ఐదు లక్షమందికి పైగా ఉపాధి అవకాశాలు లభించేవి. ప్రభుత్వంతో 22కంపెనీలు ఒప్పందం కుదుర్చుకున్నప్పటికి కేవలం మూడు కంపెనీలు మాత్రమే ప్రస్తుతం ఉత్పత్తి ప్రారంభించాయి. అయితే 18 మార్చి 2023న కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పీఎం మిత్ర పథకంలో వరంగల్ టెక్స్‌టైల్ పార్కును చేర్చేందుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేయ టం లేదు. కేంద్ర బడ్జెట్‌లో కూడా ఎలాంటి నిధులు కేటాయించలేదు. గత నెల 29న వరంగల్ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ఈ పార్కును సందర్శించారు. ఆయన ఇచ్చిన ఆదేశాలతో అధికారులు కొత్త పరిశ్రమల ఏర్పాటుకు సానుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర బడ్జెట్‌లో కేఎంటీపీకి భారీగా నిధులు కేటాయిస్తారనే ఆశతో ఓరుగల్లువాసులున్నారు.

సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం..

ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇచ్చేందుకు కసరత్తు చేసిందని, రూ.1,000కోట్ల లోపు బడ్జెట్‌తో పూర్తి అయ్యే ప్రాజెక్టులను గుర్తించి 2025 మార్చిలోపు వాటిని పూర్తి చేయాలని నిర్ణయానికి వచ్చిందని సమాచారం. వీటిలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని దేవాదుల ప్రాజెక్టుకు తొలి ప్రాధాన్యమివ్వాలని భావిస్తోంది. ఇప్పటికే ఫేస్-1, ఫేస్-2 పనులు పూర్తవగా

మిగతా 7వ పేజీలో..



కురవి మండలం సూదనపల్లిలో జ్వర బాధితులు

సూదనపల్లిలో విషజ్వరాలు

ప్రతీ ఇంట్లో ఇద్దరు బాధితులు ● పట్టించుకోని వైద్యాధికారులు

కురవి, జూలై 24 : మండలంలోని సూదనపల్లి గ్రామ విషజ్వరాలతో వణికిపోతోంది. 1600 జనాభా ఉన్న ఈ గ్రామంలో గత 10 రోజులుగా ప్రతీ ఇంటిలో జ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారు. ప్రస్తుతం అందరి ఇళ్లల్లో ఇద్దరు చొప్పున జ్వరపీడీతులు ఉన్నప్పటికి వైద్యాధికారులు మాత్రం సూదనపల్లి గ్రామం వైపు అడుగు పెట్టడం లేదు. గ్రామంలో మొత్తం చెత్త పేరుకుపోవడం, నీటి నిల్వలు ఉండడంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. విషజ్వరాలతో పాటు వైరల్ ఫీవర్‌లు విజృంభిస్తున్నాయి. జ్వరం వచ్చిన వారు కాళ్లనొప్పులు, మోకాళ్లు, కీళ్ల నొప్పులతో విలవిలలాడుతున్నారు. మహబూబాబాద్, ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి చికిత్సచేయించుకుంటున్నారు. అయినప్పటికి జ్వరాల తీవ్రత పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ గ్రామాన్ని జ్వరం నుంచి రక్షించాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

రేపు మేడిగడ్డ, కన్నెపల్లికి బీఆర్‌ఎస్ బృందం

- కేటీఆర్, హరీశ్‌రావు సహా ఎమ్మెల్యేలు, నేతల రాక



కాటారం (మహదేవపూర్ రూరల్), జూలై 24: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల పరిధిలో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ, కన్నెపల్లి పంప్‌హౌస్‌లను పరిశీలించేందుకు బీఆర్‌ఎస్ బృందం శుక్రవారం రానుంది. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో పలువురు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులు రానున్నారు. ఈ మేరకు బీఆర్‌ఎస్ వర్గాలు తెలిపాయి. ఉదయం 9 గంటలకు కన్నెపల్లి పంప్‌హౌస్‌కు నేతలు చేరుకుంటారు. అనంతరం 10.30 గంటలకు మీడియాతో మాట్లాడతారు. 11.30 గంటలకు మేడిగడ్డ బ్యారేజీ చేరుకుంటుంది. అక్కడి నుంచి బయల్దేరి మంచిర్యాల జిల్లా చెన్నూరుకు వెళ్తారు.

రోజూ వానే..
అయినా.. నిండని జలాశయాలు

- జిల్లాలో మొత్తం చెరువులు 1,590
- ఇప్పటికి వాటిలో నీరు చేరింది అంతంతే
- కానరాని భారీ వర్షాలు
- ఆందోళనలో రైతులు

మహబూబాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : ఇప్పుడు భారీ వర్షాలు కురిసే సమయం. చెరువులు, కుంటల్లో సమృద్ధిగా నీరు చేరి నిండుకుండలా కనిపించాలి. కానీ, ఆ వానలే కరువయ్యాయి. అయితే ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లాలో రోజూ చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి. జలాశయాలు ఖాళీగా కనిపిస్తున్నాయి. ప్రతీ దినం వానలు పడినా చెరువులు, కుంటల్లోకి నీరు సమృద్ధిగా రాకపోవడంతో హలధారులు ఆందోళన చెందుతున్నారు. ఈ వానాకాలంలో వరిసాగు చేసేదేలా అంటూ జిల్లా రైతులు తలలు పట్టుకుంటున్నారు. కేవలం బోర్లు, బావుల కింద మాత్రమే వరినాట్లు వేస్తున్నారు. ఈ వానాకాలంలో ప్రారంభంలోనే ఒకటి, రెండు భారీ వర్షాలు తప్ప జిల్లాలోని అన్ని మండలాల్లో చిన్నపాటి వానలే కురిశాయి. ఇలాంటి పరిస్థితుల్లో భారీ వర్షాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.

నిండిన చెరువులు ఇలా..

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 1,590 చెరువులు ఉన్నాయి. కొత్తగూడ, గంగారం, గార్ల, బయ్యారం మండలాల్లో భారీ వర్షాలు కురిశాయి. కొత్తగూడలో 380చెరువులు, కుంటలు ఉండగా, 290 చెరువుల్లో రేపో.. మాపో అలుగులు పోయడానికి సిద్ధంగా ఉన్నాయి. 90 చెరువులు అలుగులు పడ్డాయి. గంగారంలో 214 చెరువులు ఉండగా 187 చెరువులు అలుగుపడేందుకు తయారుగా ఉన్నాయి. 27 చెరువులు అలుగులు పోస్తున్నాయి. బయ్యారం మండలంలో 98చెరువులు ఉండగా, పెద్దచెరువు, తులారాం ప్రాజెక్టుతో పాటు మరో నాలుగు చెరువులు అలుగులు పడ్డాయి, 42 చెరువులు 25శాతం నుంచి 40శాతం వరకు, 50 చెరువులు 75 శాతం వరకు నీరు ఉంది. గార్ల మండలంలో 96 చెరువులు ఉండగా 95చెరువులు అలుగులు పడేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఒకటి అలుగు పడింది. పెద్దవంగరలో ఒక చెరువు అలుగు పడింది.



ఇంకా నీరు చేరని చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామ బోసకుంట చెరువు

ఘోర పరిస్థితుల్లో కొన్ని చెరువులు..

చిన్నపాటి వర్షాలే తప్ప భారీ వర్షాలు లేకపోవడంతో చెరువులు నిండక రైతులు అల్లాడిపోతున్నారు. జిల్లాలో 435 చెరువుల్లో 25 శాతం వరకు అడుగంటి ఉండగా 50 శాతం వరకు 350 చెరువులు, 50-75 శాతం వరకు 105 చెరువులు, 75-100 శాతం వరకు 574 చెరువులు, 126 చెరువులు అలుగులు పడ్డాయి. ముఖ్యంగా చిన్నగూడూరు, దంతాలపల్లి, డోర్నకల్,మరిపెడ, నర్సింహులపేట, కేసముద్రం, ఇనుగుర్తి, తొర్రూరు మండలాల్లో 25-50 శాతం వరకే చెరువుల్లో నీరు చేరింది. కనీసం 75 శాతం వరకు కూడా నిండలేదు. ఈ మండలాల్లో ఈ చెరువుల పరిస్థితి మరి ఘోరంగా ఉంది. మహబూబాబాద్, గూడూరు, సీరోలు, కురవి మండలాల్లోని చెరువులు కొంతనయంగానే ఉన్నాయి. భారీ వర్షాలు కురిస్తే తప్ప చెరువులు నిండే పరిస్థితి లేదు.



నర్సింహులపేట బంధం చెరువు కోపుల్లోకి మాత్రమే చేరిన నీరు

వరినాట్లు..

ఈ ఖరీఫ్ సీజన్‌లో 3,88,153 ఎకరాల్లో వివిధ పంటల విస్తీర్ణం వేయాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు 1,23,506 ఎకరాల వరకే వివిధ పంటలు సాగవుతున్నాయి. జిల్లాలో 1,83,209 ఎకరాల్లో వరిసాగు చేస్తారని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. అయితే వాతావరణ ప్రభావంతో ఇప్పటి వరకు 16,426 ఎకరాల్లోపే వరినాట్లు పడ్డాయి. మొక్కజొన్న 34,826, పత్తి 78,832, పెసర్లు 5,411, కందులు 511, వేరుశనగ 42, నువ్వులు 25, పసుపు 76 ఎకరాల్లో సాగు చేశారు. అదికూడా బావుల్లో నీరు ఉన్న ప్రాంతాల్లోనూ.. బోర్ల కింద మాత్రమే వరినాట్లు వేశారు. భారీ వర్షాలు కురుస్తాయని, చెరువులు నిండుతాయని ఆశతో రైతులు వరిమడులు తయారు చేసుకుంటున్నారు.

18 రోజులు వర్షాలే..

గత జూన్ నెలలో 141.6 మిల్లిమీటర్ల సాధారణ వర్షపాతం కాగా, 185.7మిల్లిమీటర్ల వర్షపాతం పడింది. 44శాతం అధికంగా కురిసింది. అయితే ఈ జూలై నెలలో మాత్రం 18రోజులు పాటు వర్షం, చిన్నపాటి చినుకులు, ముసురు తప్ప భారీ వర్షం కురియలేదు. అక్కడక్కడ ఓ మోస్తారు వర్షం పడింది. ఈనెల 24వ తేదీ వరకు 3054.9 మిల్లిమీటర్ల

మిగతా 8వ పేజీలో..

రేపు మానుకోటలో జాబ్‌మేళా

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జూలై 24 : జిల్లా కేంద్రంలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈనెల 26న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత బుధవారం తెలిపారు. భారత్ ఫైనాన్సియల్ ఇంక్లుజివ్ లిమిటెడ్ నందు లోన్ అధికారులుగా విధులు నిర్వహించుటకు ఇంటర్, డిగ్రీ ఆ పైన విద్యార్హతలు కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు 18 నుంచి 28 సంవత్సరాల వయసు గల అభ్యర్థులు అర్హులన్నారు. అభ్యర్థులు బైక్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి, సదరు అర్హతగల సర్టిఫికెట్లతో జాబ్‌మేళాకు హాజరుకావాలని సూచించారు. తెలంగాణలో ఎక్కడైనా పనిచేయుటకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ : 81210 21645ను సంప్రదించాలన్నారు.

జిల్లాలో 27,652 మంది రైతులకు
రూ.156కోట్ల రుణమాఫీ

కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్




సమావేశంలో మాట్లాడుతున్న అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ పథకం ద్వారా జిల్లాలో 27,652 మంది రైతులకు రూ.156 కోట్ల రుణమాఫీ నిధులు మంజూరు అయ్యాయని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో బుధవారం రైతు రుణమాఫీ పథకం అమలుపై వ్యవసాయ, సహకారశాఖల అధికారులు, బ్యాంకర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 3,316 మంది రైతులకు రూ.20.39 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయని చెప్పారు. రైతు రుణమాఫీ అమలులో వెనుకంజలో ఉన్న బ్యాంకుల వారీగా వివరాలు అడిగి తెలుసుకుని వెంటనే విడుదల చేసేందుకు ఆదే శాలు జారీ చేశారు. ఏమైనా సాంకేతిక సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని బ్యాంకర్లను ఆదేశించారు. మిగిలిన రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో త్వరలో వేయాలని అందుకు బ్యాంకర్లు, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకు సమయాలు పెంచి, వారికి సేవలందించాలన్నారు. సహకార సంఘాల అధికారులు వారి బ్రాంచిల్లో ప్రత్యేక ఏ ర్పాట్లు చేసి రైతులకు రుణమాఫీ నిధులు మంజూరు చేయాలన్నారు. రైతు రుణమాఫీ పథకం అమలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సేవలందించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, జిల్లా అధికారులు వెంకటేశ్వర్లు, కె. అభిమన్యుడు, మూర్తి పాల్గొన్నారు.



రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.15


తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,6.00

GLOBAL CINEMAS RELEASE

'ఎదుగుదలను ఓర్వలేకే కుట్రలు'

వరంగల్ కార్పొరేషన్, జూలై 24 : సీపీఎం పార్టీలో తన ఎదుగుదలను ఓర్చుకోలేక కొందరు కాంగ్రెస్ పార్టీ కింది స్థాయి నాయకులు కుట్రలు చేస్తూ తమ కాలనీలలో కొందరిని పార్టీలో చేర్చుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని గ్రేటర్ 2వ డివిజన్ భగత్‌సింగ్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద మల్లేశం అన్నారు. బుధవారం భగత్‌సింగ్ కాలనీలో స్థానిక సీపీఎం కార్యకర్తలతో కలిసి విలేకరులతో మాట్లాడారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

SRI VIJAYA FILMS

FAMILY ENTERTAINMENT విజయవంతమైన 5వ వారం



శ్రీకృష్ణ 70ఎంఎం - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00

PARAM JYOTHI FILMS 9848028739

UNANIMOUS EPIC BLOCKBUSTER
విజయవంతమైన 4వ వారం
తగ్గించబడిన టికెట్ రేట్స్
మల్టీప్లెక్స్: 295/-, 350/-, సింగిల్ స్క్రీన్: 175/-,110/-, 50/-



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

తెలుగు 2D

GLOBAL CINEMAS RELEASE

ఆయిల్‌పామ్ సాగుకు ఎంతో భవిష్యత్తు

భద్రాద్రి జిల్లా స్ఫూర్తితో ఇతర జిల్లాల్లో విస్తరణ : ఆయిల్‌ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

అశ్వారావుపేట, జూలై 24: రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పామాయిల్ సాగును రికార్డు స్థాయిలో చేయడం ద్వారా హబ్‌గా మారిందని ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ప్రశంసించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట, దమ్మపేట పామాయిల్ ఫ్యాక్టరీలను సందర్శించారు. ఆయా ఫ్యాక్టరీలు పనిచేసే విధానం, క్రషింగ్, ఆయిల్ రికవరీ, ఫ్యాక్టరీల కండీషన్, ఉప ఉత్పత్తులు, ఇతర సాంకేతిక వివరాలను ఆయిల్‌ఫెడ్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా ఆయిల్ పామ్ సాగు అనుభవాలతో వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ జరగాల్సి ఉందని అన్నారు.

ఆయిల్‌పామ్ తూకం వేసే వే బ్రిడ్జి వద్ద, ఆన్‌లైన్ బిల్లు ప్రాసెస్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి మోసాలకు తావులేకుండా చూడాలని కోరారు. దేశానికి ఏడాది కోటి టన్నుల పామాయిల్ అవసరం వుందని, కానీ మూడు లక్షల టన్నులే అందు బాటులో వుందని మిగతాది మలేషియా, ఇండోనేషియా వంటి ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్టు రాఘ వరెడ్డి తెలిపారు. ఆయి ల్‌ఫెడ్ అధికారులు నిరం తరం రైతులకు అందు బాటులో ఉండి వారి సందేహాలు తీర్చాలని సూచించారు. తెలంగాణలోని భూములు ఆయిల్‌పామ్ సాగుకు అనుకూలంగా ఉన్నందున ఆయిల్‌ఫెడ్ ద్వారా రైతులు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అనంతరం నారవారిగూడెంలోని ఆయిల్‌ఫెడ్ డివిజన్ కార్యాలయం, నర్సరీలను సందర్శించారు. రాయితీలు వస్తున్నాయా? ఈ ఏడాది ఎన్ని ఎకరాల్లో మొక్కలు వేశారనే విషయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ జనరల్ మేనేజర్ పి.సుధాకరరెడ్డి, డివిజనల్ మేనేజర్ ఆకుల బాలకృష్ణ పాల్గొన్నారు.



ఫ్యాక్టరీని సందర్శించిన జంగా రాఘవరెడ్డి, అధికారులు

పెద్దమ్మతల్లి దేవాలయంలో చోరీ

అమ్మవారి అభరణాలు ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు

ధర్మసాగర్, జూలై 24: పెద్దమ్మతల్లి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటన పెద్ద పెండ్యాలలో జరిగింది. ధర్మసాగర్ సీఐ మహేందర్ బుధవారం తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపెండ్యాలలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పిట్టల అశోక్ రోజూ మాదిరిగా పెద్దమ్మ తల్లి గుడిని శుభ్రం చేసి మంగళవారం రాత్రి 8.30 గంటలకు తాళం చేసి ఇంటికి వెళ్లాడు. బుధవారం ఉదయం ఉత్సవ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు అశోక్ వద్ద నుంచి గుడికి సంబంధించిన తాళాన్ని తీసుకుని గుడి వద్దకు వెళ్లి చూసే సరికి గుడి ఇనుపగేట్‌కు వేసిన తాళం పగులగొట్టి ఉంది. దీంతో వెంకటేశ్వర్లు విషయాన్ని అశోక్‌కు చెప్పడంతో గుడిలోనికి వెళ్లి చూడగా అమ్మ వారి మెడలో గల రెండు బంగారు పుస్తెలు, ముక్కు పుడుక, నాలుగు వెండి మట్టెలు అపహరణకు గురైనట్లు గుర్తించారు. వీటి విలువ సుమారు 67,400 వరకు ఉంటుందన్నారు. సంఘటనా స్థలాన్ని కాజీపేట ఏసీపీ తిరుమల్‌రావు, సీఐ మహేందర్‌లు సందర్శించి వివరాలను కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కమిటీ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాలల ప్రతిష్ఠను పెంపొందించే బాధ్యత ఉపాధ్యాయులదే : డీఈవో

ఐనవోలు, జూలై 24: ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠను పెంపొందించే బాధ్యత ఉపాధ్యాయులదేనని హనుమకొండ డీఈవో వాసంతి అన్నారు. ఒంటిమామిడిపల్లి ప్రభుత్వ పాఠశాలను బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ విద్యా సంవత్సరానికి విద్యార్థుల నమోదు ఏలా ఉంది, విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసే దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పుస్తకాల వివరాలను, మధ్యా హ్నం భోజనం మెనూ ప్రకారం పంపిణీ చేస్తున్నారా, ఎఫ్ఎల్ఎన్ ఉన్నతి లక్ష్యం, కార్యక్రమాల ద్వారా విద్యార్థులతో కనీన అభ్యసన సామార్థ్యాలు ఎంత మేరకు వృద్ధి చెందాయి లాంటి విషయాలు హెచ్ఎం ప్రతాప్‌రత్నకుమార్‌ని అడిగితెలుసుకున్నారు. విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేరని చెప్పడంతో ప్రస్తుతానికి కావాల్సిన ఉపాధ్యాయులను వెంటనే నియమిస్తామని డీఈవో హామీ ఇచ్చారు. గడిచిన సంవత్సరాల్లో 10వ తరగతి 100శాతం ఫలితాలు సాధించడంతోపాటు, ఎన్ఎంఎంఎస్ లాంటి జాతీయ స్థాయి పరీక్షల్లో ఏడుగురు విద్యార్థులు అర్హత సాధించడం గొప్ప విషయమన్నారు. ఈ పాఠశాలలో అందరు ఎస్జీటీ ఉపాధ్యాయులైనప్పటికీ 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉపాధ్యాయుల బోధన బాగుందని కొనియాడారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సినీప్లానెట్ - కొంపల్లి 10.30am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.20pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am
జె.పి. సినిమాస్ - చందానగర్ 7.30pm

ABD PRODUCTIONS THROUGH PARAMJYOTHI FILMS 9848028739

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10am
పివిఆర్ - పంజాగుట్ట 4.30pm
జె.పి. సినిమాస్ - చందానగర్ 4.30pm

SMK FILMS THRO PRK FILMS 9154578901/8919077130

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.45
టికెట్ ధర: 175/-, 110/-, 55/-

అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల

ADVANCE BOOKING OPEN మల్టీప్లెక్స్: 150/-, సింగిల్ స్క్రీన్: 110/- 80/- 50/-



సప్తగిరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | అంబ 70 ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీకాంత్ కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

గుర్తింపు సరే.. అభివృద్ధి ఏదీ?



సోమసూత్రం పని చేయకపోవడంతో నీటిని బిందెలతో బయటకు పంపిస్తున్న దృశ్యం (ఫైల్)

శిథిలావస్థకు చేరుతున్న సంరక్షణకు... నోచని శిల్పం

సక్షాసన ప్రదేశంలో పడుతున్న వాన నీరు

రామప్ప దేవాలయం

- అరుదైన ఖ్యాతి గడించి మూడేళ్లయినా మారని రామప్ప పరిస్థితి
- ప్రత్యేక దృష్టి పెట్టాలంటున్న పర్యాటకులు
- రామప్పకు యునెస్కో గుర్తింపు దక్కి మూడేళ్లు

యునెస్కో గుర్తింపు పొందిన వారసత్వ సంపదపై చిన్నచూపు

వెంకటాపూర్(రామప్ప), జూలై 24: కాకతీయ కళా వైభవానికి ప్రతీకగా నిలిచి.. ప్రపంచ వారసత్వ సంపదగా వరల్డ్ హెరిటేజ్ కమిటీ (యునెస్కో) గుర్తింపు సాధించిన ములుగు జిల్లాలోని రామప్ప రామలింగేశ్వరస్వామి ఆలయం అభివృద్ధిలో వెనుకబాటుకు గురవుతూనే ఉంది. అరుదైన ఖ్యాతి గడించి మూడేళ్లయినా దేవాలయ పరిస్థితిలో మాత్రం మార్పు రాలేదు. 2021 జూలై 25న ప్రపంచ వారసత్వ సంపదగా వరల్డ్ హెరిటేజ్ కమిటీ రామప్పను గుర్తించింది. ప్రపంచవ్యాప్తంగా 42 వారసత్వ కట్టడాలు యునెస్కో పరిశీలనకు ఎంపిక కాగా మన దేశం నుంచి 2020 సంవత్సరానికి రామప్పకు మాత్రమే ఈ ఖ్యాతి దక్కింది. తెలుగు రాష్ట్రాల్లో వారసత్వ గుర్తింపు పొందిన తొలి కట్టడంగా రామప్ప రికార్డు సృష్టించింది. చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, జలపాతాలు క్రీస్తుపూర్వం నుంచి తెలంగాణలో ఎన్నో ఉన్నా యునెస్కో గుర్తింపు పొందిన వారసత్వ సంపద జాబితాలో తెలంగాణ రాష్ట్రం నుంచి రామప్ప 39వ ప్రపంచ వారసత్వ కట్టడంగా ఎంపికైంది. రామప్ప ఆలయానికి యునెస్కో గుర్తింపు వచ్చి మూడేళ్లలో జరిగిన అభివృద్ధి, ఇంకా చేయాల్సిన పనులపై ప్రత్యేక కథనం...

భారతదేశంలో సుమారు 3,600 చారిత్రక కట్టడాలు ఉన్నాయి. అంతర్జాతీయ సంస్థ (యునెస్కో) ఈ తరహా కట్టడాలకు గుర్తింపునిస్తోంది. 2021 వరకు రామప్ప సహా 39 కట్టడాలకు మాత్రమే అంతర్జాతీయ స్థాయి గుర్తింపు ఇచ్చారు. యునెస్కో గుర్తింపు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు రామప్ప పరిరక్షణ కమిటీ తీవ్రంగా కృషి చేసింది. ఈ క్రమంలో 2017లో తొలి డోజర్‌ను ప్యారిస్‌లోని యునెస్కో కార్యాలయానికి పంపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు కాకతీయ హెరిటేజ్ సైట్ హైదరాబాద్‌కు చెందిన సీనియర్ ఆర్కిటెక్ సూర్యనారాయణమూర్తితో తయారు చేయించి అప్పటి కేంద్ర పురావస్తుశాఖ డైరెక్టర్ ఆఫ్ జనరల్ (డీజీ) విద్యావతి ఆధ్వర్యంలో పంపించారు. దీని ఆధారంగా 27 డిసెంబరు 2019లో థాయిలాండ్ దేశానికి చెందిన యునెస్కో ప్రతినిధి వాసుపోశ్యా నందన సందర్శించారు. వరుసగా రెండు రోజులు రామప్పలో మకాం వేసి రామప్ప యునెస్కో గుర్తింపు ఎంపికకు కావాల్సిన సూచనలు తయారు చేస ప్రగతి నివేదికను ప్యారిస్‌లోని యునెస్కో కార్యాలయంలో సమర్పించారు. అప్పటి నుంచి రామప్పకు యునెస్కో గుర్తింపు వచ్చిందనే ఆశతో రామప్పలో సంబరాలు జరుపుకున్నారు.

యునెస్కో ప్రతినిధి ఇచ్చిన సూచనలు ఇవే...

రామప్పకు యునెస్కో గుర్తింపు రావడానికి వాసుపోశ్యానందన పలు సూచనలు చేశారు. రామప్ప ప్రధాన ఆలయానికి సమీపంలో ఉన్న కామేశ్వరాలయాన్ని పునర్నిర్మాణం చేయాలని, ఆలాగే ప్రధాన ఆలయం చుట్టుపక్కల ఉన్న గోల్లాలగుడి, శివాలయాలను ఒకే కాంప్లెక్స్‌లో ఉండేలా తయారు చేయాలని సూచించారు. అలాగే 100 మీటర్ల దూరం వరకు కోర్ ఏరియాగా గుర్తించాలని, 101 నుంచి 200 మీటర్ల వరకు క్రమబద్ధీకరించి పర్యాటకులను ఆకర్షించేలా కట్టడాలు నిర్మించాలని అన్నారు. అంతే కాకుండా 201 నుంచి 500 మీటర్ల వరకు బఫర్‌జోన్ ఏర్పాటు చేసి పాలంపేట స్పెషల్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు.

రాష్ట్రపతి రాక..

రాష్ట్రపతి ద్రౌపదిముర్ము 2022 డిసెంబర్ 29న తొలిసారిగా రామప్ప ఆలయాన్ని సందర్శించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అప్పటి గవర్నర్ తమిళసై సౌందరరాజన్, అప్పటి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి, ప్రస్తుత గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి, అప్పటి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కూడా పర్యటించారు. అంతేకాకుండా అప్పటి సుప్రీంకోర్టు జడ్జి రమణ రామప్ప కళా సంపదను చూసి అబ్బురపడ్డారు. అప్పటి రాష్ట్ర మంత్రి కేటీఆర్ కూడా రామప్పను సందర్శించారు. గతేడాదిలో కాంగ్రెస్‌పార్టీ రోడ్‌షోలో భాగంగా కాంగ్రెస్‌పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ కూడా రామప్పను సందర్శించి ప్రశంసించారు. యునెస్కో గుర్తింపుతో మారుమూల పల్లె పాలంపేట అంతర్జాతీయ స్థాయిలో చోటు సంపాదించుకోవడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

ప్రపంచ గుర్తింపు వచ్చాక...

రామప్పకు యునెస్కో గుర్తింపు వచ్చాక రూ.11కోట్లతో కామేశ్వర ఆలయం పునర్నిర్మాణం చేయాలని ఆదేశాలు వచ్చాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు సాగడంలేదు. రూ.25లక్షలతో గార్డెన్ సుందరీకణ, రూ.30లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం, రూ 2కోట్లతో మౌలిక వసతులు, అంతర్జాతీయస్థాయి మరుగుదొడ్ల నిర్మాణం, దివ్యాంగుల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు, చంటి పిల్లల కోసం ప్రత్యేక వసతులు, సోలార్ లైట్ల ఏర్పాటు, క్యాంటీన్ల ఏర్పాటు, సూచిక బోర్డుల ఏర్పాటు, చెవిటి,మూగ వారి కోసం క్యూఆర్ కోడ్‌ల ఏర్పాటు, 2018లో తూర్పు ప్రాకార గోడ కూలిపోవడంతో రూ.40లక్షలతో తూర్పు ప్రాకార గోడ పునర్నిర్మాణం చేశారు. రూ. 35లక్షలతో దక్షిణ ప్రాకారగోడ కూలడానికి సిద్ధంగా ఉండటంతో 2022 డిసెంబరులో తొలగించి 2023లో పునర్నిర్మాణం చేశారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దృష్టిలో ఉంచుకుని రామప్ప ఆలయం చుట్టూ మూడు రంగుల జెండాతో కూడిన ఎల్ఈడీ లైటింగ్ ఏర్పాటు చేశారు. ఆలాగే నార్త్, ఈస్ట్ ప్రాకారగోడల నిర్మాణం కోసం రూ.35 లక్షలతో టెండర్ పిలువగా టెండర్ దక్కించుకున్న వ్యక్తి రాకపోవడంతో ఆ పనులు పూర్తికాలేదు.

ప్రసాద్ స్కీంలో రూ.62కోట్లతో పనులు

ప్రపంచ వారసత్వ సంపద అయిన సుప్రసిద్ధ రామప్ప దేవాలయానికి తూర్పుముఖ ద్వారం సమీపంలో ప్రసాద్‌స్కీం కింద రూ. 62కోట్లతో 22-12-2022లో నిధులు మంజూరు కాగా, అదే నెల 29న భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, గవర్నర్ తమిళసై సౌందరరాజన్, అప్పటి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్, స్థానిక ఎమ్మెల్యే ప్రస్తుత మంత్రి ధనసరి సీతక్కతో కలిసి రామప్పను సందర్శించారు. అనంతరం ప్రసాద్‌స్కీంలో వచ్చిన పనులకు రాష్ట్రపతి శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం ఆ పనులు కొనసాగుతున్నాయి. సైట్ ఏలో పదెకరాల్లో ఇంటర్‌పిటిషన్ సెంటర్ జీ1, ఫుడ్‌కోర్టు విత్ గ్లాస్, సావనీర్‌స్టాల్స్ విత్ ఆర్నమెంటల్, టాయిలెట్స్ బ్లాక్స్, సెక్యూరిటీ క్యాబిన్, కాంపౌండ్‌వాల్, ఆలాగే సైట్ బిలో 9 ఎకరాల్లో టికెట్ కౌంటర్, కాంపౌండ్ వాల్, గ్రావెల్ ఫిల్లింగ్స్, మినీథియేటర్ తదితర నిర్మాణాలు చేపడుతున్నారు. ఈనిర్మాణాలను 2024 డిసెంబరులోగా పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేసినట్లు టూరిజం అధికారులు తెలిపారు.

మూడేళ్లయినా అభివృద్ధి శూన్యం

ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు వచ్చి ఇప్పటికీ మూడు సంవత్సరాలైనా అభివృద్ధి మాత్రం జరగడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కామేశ్వరాలయం పునర్నిర్మాణం, ఉప ఆలయాలపై పట్టింపులేనితనం, తూర్పు ముఖ ద్వారం చీకటిమయం, సెంట్రల్ లైటింగ్ వెలుగులులేవు. శివలింగానికి చిలకరింపు అభిషేకాలే. సోమసూత్రంపై నీలినీడలు, ఆలయం ఉరుస్తున్నా పట్టించుకోకపోవడం, నందీశ్వరుడిపై నీడలేదు, ఆలయం చుట్టూ సరిగా ఫెన్సింగ్ లేదు. సరస్సుపై మినీట్యాంక్‌బండ్ లేకపోవడం, కట్టపై ఉన్న ఉప ఆలయాలపై పట్టింపులేదు వంటి సమస్యలు ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. రానున్న రోజుల్లో రామప్పను అభివృద్ధి చేసి మరింత శోభాయమానంగా విరాజిల్లేలా అధికారులు చొరవ చూపాలని పర్యాటకులు, భక్తులు కోరుతున్నారు.

జేఎన్ఎస్‌ను సందర్శించిన 'సాట్' డైరెక్టర్



జేఎన్ఎస్‌లోని సింథటిక్‌ట్రాక్‌ను పరిశీలిస్తున్న సాట్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి

వరంగల్ స్పోర్ట్స్, జూలై 24 : హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్)ను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (సాట్) డైరెక్టర్ డాక్టర్ కె.లక్ష్మి ఐఏఎస్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేడియంలోని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన అథ్లెటిక్స్ సింథటిక్ ట్రాక్‌ను పరిశీలించారు. అనంతరం జిల్లా క్రీడల అధికారి అశోక్‌కుమార్‌తో కలిసి హాస్టల్ నిర్వాహణ, మౌలిక వసతులతో పాటు ఇతర క్రీడా అంశాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరం తరువాత పెద్ద నగరంగా పేరు గాంచిన హనుమకొండలో అతి పెద్ద స్టేడియం ఉందని, ఇక్కడ సీనియర్ కోచ్‌లో అందుబాటలో ఉండడం అభినందనీయమన్నారు. అదే విధంగా రీజనల్ స్పోర్ట్స్ హాస్టల్‌లో ఉండే బాల బాలికలకు నూతన వసతి గృహం నిర్మాణంతో పాటు క్రీడా వసతులకు గాను రూ. 14 కోట్ల నిధులను అందించాలని సాట్‌కు ప్రతి పాదనలు పంపించామన్నారు. అంతకు ముందు వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఏ కోచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆగస్టు 1న మానుకోటకు 'వాల్యూగోల్డ్'

- రాష్ట్రంలోనే మొట్టమొదటి బంగారం కొనుగోలు వాహనం



వరంగల్‌లో వాల్యూగోల్డ్ ప్రచారంలో పాల్గొన్న గంగవ్వ, సంస్థ ప్రతినిధులు

మహబూబాబాద్ టౌన్, జూలై 24 : మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి బంగారం కొనుగోలు చేసే వాహనం ఆగస్టు 1న రానున్నట్లు వాల్యూ గోల్డ్ సీఈవో భరద్వాజ్ పంపత్వార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా బంగారం కొనుగోలుచేసే వాహనం మానుకోటకు వస్తుందని పేర్కొన్నారు. తమ ఆర్థిక అవసరాల కోసం బం గారాన్ని అమ్మి డబ్బు కావాలనుకుంటున్నారో.. వారందరికి బంగారాన్ని సులభంగా అమ్మే అవకాశాన్ని వాల్యూగోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ కల్పిస్తోందని చెప్పారు. ప్రస్తుతం బంజారాహిల్స్, సికింద్రాబాద్, ఉప్పల్, కూకట్‌పల్లి, చింతల్‌లో వాల్యూగోల్డ్ బ్రాంచ్‌లు ఉన్నాయని చెప్పారు. ఈనెల 22 నుంచి 30 వరకు వరంగల్‌లో వాహనం తిరుగుతుం దని వివరించారు. బంగారాన్ని అమ్మదలిచిన వారు వాహనం వద్దకు తీసుకువచ్చి నాణ్యత పరీక్ష చేయించి బంగారంను కరిగించి దాన్ని విక్రయించి తక్షణమే నగదు పొందవచ్చని పేర్కొన్నారు. బంగారం కొనుగోలు ప్రక్రియ మొత్తం ఈ వాహనంలోనే చేస్తారని చెప్పారు. వాల్యూగోల్డ్ సేవలను మారుమూల ప్రాంతాలకు కూడ విస్తరింప చేయడం సంతోషంగా ఉందని సీఈవో భరద్వాజ్ పంపత్వార్ తెలిపారు.

నాణ్యత ప్రమాణాలను పొందుపరచాలి

- టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి

హనుమకొండ టౌన్, జూలై 24 : ట్రాన్స్‌ఫార్మర్లలో వైఫల్యాలను తగ్గించడానికి కొనుగోళ్లలో నాణ్యత ప్రమాణాలు పొందపరచాలని టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి సూచించారు. సీజీయంలు, జీయంలతో సీఎండీ బుధవారం నక్కలగుట్టలోని విద్యుత్‌భవన్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ ఎస్పీఎం షెడ్లలో నాణ్యత ప్రమాణాలతో కూడిన ట్రాన్స్‌ఫార్మర్ల రిపేరు పెంచాలన్నారు. ఎల్కతుర్తి ఎస్పీఎం షెడ్డును అధునాతన సాంకేతికత పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. సబ్‌స్టేషన్‌లను సమర్థవంతంగా నిర్వహించేందుకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసిజర్‌ను పాటించాలన్నారు. లెంతీ లైన్‌ల మధ్య సమస్యలను పరిష్కరించడానికి ములుగు, నర్సంపేట ఏరియాలో ప్రతీ 4 కిలోమీటర్లకు ఒకటి చొప్పున ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్లు పెడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డైరెక్టర్లు అశోక్‌కుమార్, సదర్‌లాల్, తిరుపతిరెడ్డి, మధుసూదన్, సిజియంలు కిషన్, రాజు చౌహాన్, కె.ఎస్.గుట్ట, జియంలు గౌతమ్‌రెడ్డి, నాగప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అందరూ ప్రకృతి జీవన విధానాన్ని అలవర్చుకోవాలి

- కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి



రిజిస్ట్రార్ మల్లారెడ్డిని సన్మానిస్తున్న ప్రొఫెసర్ రామేశ్వరం తదితరులు

కేయూ క్యాంపస్, జూలై 24 : భారతీయ జీవన విధానంలో ప్రకృతి జీవన విధానం అత్యుత్తమైందని అందరూ అలవర్చుకోవాలని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ హంటర్‌రోడ్డులోని కేయూ రిటైర్డు ప్రొఫెసర్ గుజ్జుల రామేశ్వరం నిర్వహిస్తున్న రామేశ్వరం ఇంటర్నేషన్ నాచురోపతి లైబ్రరీ రిసెర్చ్ సెంటర్ 6వ వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశం ప్రపంచ దేశాలకు ఎంతో ప్రకృతి విజ్ఞానాన్ని ఇచ్చిందన్నారు. ప్రకృతితో సహజీవనంలో వ్యాధులు, రోగ నివారణకు ఆయుర్వేదం, యోగా, సిద్ధా, యునాని, హోమియో ఎంతో ఉపయోగపడుతోందని చెప్పారు. పాశ్చాత్య దేశాల జీవన విధానం, ఆహారపు అలవాట్లను మానుకోవాలని చెప్పారు. ప్రొఫెసర్ రామేశ్వరం విలువైన గ్రంథాలను సేకరించి సొంత ఖర్చులతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. వర్సిటీలో ఆయుర్వేద లైబ్రరీని అనుసంధానం చేసేందుకు ఆలోచిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మల్లారెడ్డిని రామేశ్వరం శాలువ, జ్ఞాపిక అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు ప్రొఫెసర్లు గిరీశం, సత్యనారాయణ, విద్యాసాగర్‌రెడ్డి, లక్ష్మణాచారి, రాజ్ మహ్మద్, ఆర్‌జే ప్రసాద్, డాక్టర్ రఘురామయ్య, జర్నలిస్టు చిలుముళ్ళ సుధాకర్ పాల్గొన్నారు.

కేయూ ప్రీ పీహెచ్‌డీ పరీక్షల ఫీజు చెల్లింపు గడువు 31

కేయూ క్యాంపస్, జూలై 24 : కాకతీయ యూనివర్సిటీలోని అన్నివిభాగాల ప్రీ పీహెచ్‌డీ పరీక్షల ఫీజులను ఎటువంటి అపరాధ రుసుం లేకుండా జూలై 31 వరకు చెల్లించుకోవాలని కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ శ్రీరామోజు నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ బీఎస్ఎల్ సౌజన్యలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సైన్స్, ఆర్ట్స్, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, సోషల్ సైన్స్, ఎడ్యుకేషన్, లా, ఫార్మసీ, ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ తదితర పీహెచ్‌డీ అడ్మిషన్లు కల్గిన విద్యార్థులను ఫీజులను చెల్లించుకోవాలని కోరారు. రూ.250 అపరాధ రుసుంతో ఆగస్టు 7 వరకు ఫీజులు చెల్లించుకునేందుకు అవకాశంఉందన్నారు.

1 నుంచి కేయూలో ఇంగ్లీష్ తరగతులు

కేయూ క్యాంపస్, జూలై 24: కేయూ సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ (సెల్ట్) ఆధ్వర్యంలో 40 రోజులు పాటు స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ శిక్షణ తరగతులు ఆగస్టు 1 నుంచి నిర్వహిస్తామని సెల్ట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.మేఘనరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 1500ఇతరలకు, రూ.100 క్యాంపస్ విద్యార్థులు క్లాస్‌లకు చెల్లించుకోవాలని పేర్కొన్నారు. ఆసక్తి కల్గిన వారు కేయూ క్యాంపస్‌లోని ఇంగ్లీష్ విభాగంలో సంప్రదించాలని కోరారు. ఆగస్టు 1నుంచి ప్రతీ రోజు సాయంత్రం 4గంటల నుంచి 6గంటల వరకు తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

గంజాయి పీలుస్తున్న ఇద్దరు యువకుల అరెస్టు

వరంగల్ క్రైం, జూలై 24 : గంజాయి పీలుస్తున్న ఇద్దరు యువకులను కాకతీయ యూనివర్సిటీ పోలీసులు పట్టుకుని వారి వద్ద నుంచి 100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ రవిందర్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం పెట్రోలింగ్ చేస్తుండగా గుండ్లసింగారం కెనాల్ వద్ద చెట్ల పొదల్లో కె.రాహుల్, పి.రవిందర్ అనే ఇద్దరు యువకులు సిగరెట్లు తాగుతూ కనిపించారు. అనుమానం వచ్చి వారిని పట్టుకుని ప్రశ్నించగా కాజీపేట వద్ద గుర్తుతెలియని వ్యక్తి నుంచి గంజాయి కొనుక్కుని తాగుతున్నట్లు తెలిపారు. వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవిందర్ తెలిపారు. పట్టుబడిన వారిలో రాహుల్ హసన్‌పర్తి మండలం ముచ్చర్ల వాసి కాగా రవిందర్ ఏటూర్‌నాగారం మండలం కమలాపూర్ గ్రామస్థుడు.

ఓరుగల్లుకు వరాలిచ్చేనా?

5వ పేజీ తరవాయి

కీలకమైన మూడో విడత పనులు కూడా దాదాపు పూర్తయ్యాయి. ఇప్పటి వరకు రూ.13,911కోట్లు వరకు ప్రభుత్వం దేవాదుల కోసం ఖర్చు చేయగా మరో రూ.3,588కోట్లు అవసరమని అధికారులు ప్రతిపాదనలు పంపించారు. 3వేల ఎకరాలకు పైగా భూసేకరణ చేయాల్సి ఉండగా, ఇందులో 952ఎకరాలు పట్టణ ప్రాంతంలో ఉంది. దీంతో భూసేకరణతో సంబంధం లేకుండా కేవలం రూ.650కోట్లు కేటాయిస్తే మూడో విడత నీళ్లను ఎత్తిపోసుకునే వీలుందని ప్రభుత్వం ప్రాథమిక అంచనాకు వచ్చింది. ఈ మొత్తాన్ని ప్రస్తుత బడ్జెట్‌లో కేటాయించే అవకాశం ఉందని సమాచారం. అలాగే వర్ధన్నపేట, తొర్రూరు ప్రాంతాల భూములకు సాగునీరందించే ఎస్సారెస్పీ-2కు సంబంధించి పనులు పూర్తి చేసేందుకు రూ.250కోట్ల వరకు అవసరమని గుర్తించారు. అలాగే భూపాలపల్లి జిల్లా కాటారంలోని చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తికి రూ.350కోట్లు అవసరమని భావిస్తున్నారు. ఇప్పటికే ఇక్కడ పనులు కూడా జరుగుతున్నాయి. అలాగే సరిహద్దులో ఉన్న ములుగు జిల్లా వాజేడు మండలం కిష్టాపూర్ అడవుల్లోని మోడికుంట ప్రాజెక్టును కూడా వినియోగంలోకి తీసుకొచ్చేందుకు ప్రతిపాదనలు చేశారు. 19ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ మోడికుంట ప్రాజెక్టుకు రూ.500.25కోట్లతో డీపీఆర్ సిద్ధం చేసి అనుమతుల కోసం కేంద్ర జలసంఘం (సీడబ్ల్యుసీ)కి పంపారు. ఈ క్రమంలో మోడికుంటకు కూడా నిధులు కేటాయించే అవకాశం కనిపిస్తోంది. ములుగు జిల్లా పాలెంవాగు ప్రాజెక్టును గత ప్రభుత్వం హడావిడిగా ప్రారంభించింది. అయితే డిస్ట్రిబ్యూటర్ కెనాళ్లు, పిల్ల కాలువలు పూర్తవకపోవడంతో రైతులకు సాగునీరందటం లేదు. పాలెంవాగు ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు రూ.125కోట్ల వరకు అవసరంగా గుర్తించారు. బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారనే ఆశతో ఉన్నారు. అలాగే దేవాదుల నుంచి రామప్ప చెరువులోకి నీటిని ఎత్తిపోసి అక్కడి నుంచి పాకాల, లక్నవరం చెరువుల్లోకి నీటిని తరలించాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో సుమారు 32వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. అయితే పాకాల వరకు దేవాదుల నీళ్ల ఎత్తిపోసే పనులు పూర్తయినా రామప్ప నుంచి లక్నవరం వరకు నీటిని ఎత్తిపోసే పనులకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. ప్రధానంగా 103.31ఎకరాల భూసేకరణ సమస్యగా మారింది. లక్నవరం వరకు గ్రావిటీ కెనాల్ పనులు పూర్తి చేయాలని సూచించారు. సుమారు రూ.61కోట్లు కేటాయిస్తే పనులు పూర్తి అవుతాయని అంచనా. వీటితో పాటు మరికొన్ని మైనర్ ప్రాజెక్టులకు కూడా ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించే అవకాశం ఉందని ఉమ్మడి జిల్లా ప్రజలు ఆశాభావంతో ఉన్నారు.

ఉమ్మడి జిల్లాలోని మరికొన్ని..

- మహబూబాబాద్ జిల్లా మల్యాల కృషి విజ్ఞాన కేంద్రాన్ని(కేవీకే) ఉద్యాన యూనివర్సిటీగా మార్చాలనే డిమాండ్ ఉంది. 1998 నుంచి ఇక్కడి రైతులు ఉద్యాన యూనివర్సిటీ కోసం ఆందోళనలు చేస్తున్నారు. బడ్జెట్‌లో మహబూబాబాద్ రైతుల కల నేరవేరుతుందా అనే ఆశతో ఎదురుచూస్తున్నారు.
- జనగామ జిల్లా కల్లెం టెక్స్‌టైల్ పార్కు కోసం గత ప్రభుత్వం ప్రయత్నాలు చేసింది. 2019లో అప్పటి ఐటీ మంత్రి కేటీఆర్ చొరవతో పనుల్లో కదిలిక వచ్చింది. పార్కులో మౌలిక సదుపాయలు కల్పించాలి. 40మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ముందుకొచ్చారు. పూర్తి స్థాయిలో నిధులు లేకపోవటంతో ఆశించిన స్థాయిలో పరిశ్రమలు రావటం లేదు.
- కొడకండ్ల మినీ టెక్స్‌టైల్ పార్కు కోసం 2020-21లో భూమిని పరిశీలించారు. కానీ ప్రత్యేకంగా నిధులు కే టాయింపులు లేకపోవటంతో అడుగులుపడటం లేదు.
- ములుగు జిల్లా మంగపేటలో బిల్ట్ ఫ్యాక్టరీని పూర్తిగా మూసేసి ఐటీసీ కంపెనీకి లీజుకు ఇచ్చారు. ఈ ప్రాంతంలో కొత్త ప్రాజెక్టు ఏర్పాటు చేస్తే గిరిజనులకు ఉపాధి అవకాశాలు ఏర్పాటవుతాయని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తుందన్న ఆశతో ఉన్నారు.
- యునెస్కో గుర్తింపు పొందిన రామప్పలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి లేదు. కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కీం కింద రూ.60 కోట్లు కేటాయించి పనులు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ఉపాలయాల పునరుద్ధరణకు రూ.25కోట్ల వరకు కేటాయిస్తామని ప్రకటించిన నిధులు విడుదలలో జాప్యం జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత పైసా నిధులు కేటాయించలేదు. బడ్జెట్‌లో రామప్ప అభివృద్ధికి నిధులు కేటాయిస్తారనే ఆశతో ఉన్నారు.
- హనుమకొండ జిల్లా మడికొండలో వీవర్స్ పార్కు అభివృద్ధికి చేయూతనిచ్చేలా ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారనే ఆశతో చేనేత కార్మికులున్నారు.
- వరంగల్ మహానగరంలో ఐటీ టవర్లను తీసుకరావటంతో పాటు కొత్త పరిశ్రమలు వచ్చేలా నిధులు కేటాయింపులు ఉంటాయని ఆకాంక్షిస్తున్నారు.
- వరంగల్‌లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి నిధుల కొరత ఉంది. ఇటీవల సీఎం సైతం ఈ ఆస్పత్రిని పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేసేందుకు నిధులు కేటాయిస్తారని భావిస్తున్నారు.
- వరంగల్ జైలును 2021 జూన్ 1న కూల్చేసి ఆస్పత్రిని నిర్మించారు. మామునూరులో రూ.250కోట్ల వ్యయంతో అత్యాధునిక జైలును నిర్మిస్తామని గత ప్రభుత్వం ప్రకటించింది. అయితే నిధుల కొరతతో జైలు పనులు ముందుకు సాగటం లేదు.
- ఖిలా వరంగల్ కోటను మరింత అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని నగరవాసులు, పర్యాటకులు ఎదురు చూస్తున్నారు.
- భూపాలపల్లిలో సింగరేణి కార్మికులు అత్యధికంగా ఉండటంతో ఇక్కడ మైనింగ్ విద్యాలయంతో పాటు ఇంజనీరింగ్ కాలేజీ కూడా ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ చూపుతుందనే ఆశతో ప్రజలున్నారు.

అన్నదాతలను మోసగిస్తున్న కాంగ్రెస్

- రైతుబంధు పైసలు రుణమాఫీకి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

పెద్దవంగర (మహబూబాబాద్ జిల్లా), జూలై 24 : రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. పెద్దవంగర మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో రైతులందరికీ రుణమాఫీ చేస్తామని నమ్మించి , కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి, ఇప్పుడు రుణమాఫీకి అనేక ఆంక్షలు, కొర్రీలు పెట్టి ఆగం ఎందుకు చుస్తున్నదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదని, మోసపూరితమని ధ్వజమెత్తారు. రుణమాఫీ పేరిట రాష్ట్ర రైతాంగాన్ని రైవంత్ సర్కార్ మోసం చేస్తున్నదని ధ్వజమత్తారు. రైతులకు జూన్‌లో ఇవ్వాల్సిన రైతు బంధు నిధుల్లోంచి రూ.7000 కోట్లు దారిమళ్లించి వాటిని రుణమాఫీగా అందిస్తున్నామని చెబుతూ రేవంత్ సర్కార్ పోజులు కొడుతున్నదని దుయ్యబట్టారు. రైతలకు హక్కుగా రావాల్సిన రైతు బంధు డబ్బు నుంచి కొంత మొత్తాన్ని విదిల్చి రుణమాఫీగా ఇస్తున్నట్టు చెప్పుకోవడం దారుణమని మండిపడ్డారు. రైతుల జీవితాలతో ఆడుకుంటే ఊరుకునేది లేదని, రైతులందరికీ రుణమాఫీ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు.

పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ చేతుల్లో పెట్టడంతో ప్రజలు కష్టాలు మొదలయ్యాయని విమర్శించారు. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రతీ రైతును ఆదుకున్నామని, సబ్బండవర్గాలకు అండగా నిలిచామని తెలిపారు. కాంగ్రెస్ రాగానే కరువు, కష్టాలు, కరెంట్ కోతలు మళ్లీ మొదలైనట్లు వివరించారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వి.రామచంద్రయ్యశర్మ, శ్రీరాం సంజయ్, శ్రీరాం సుధీర్, వెంకన్న, రాసాల సమ్మయ్య, శ్రీరాం రాము, వెంకట్రామయ్య, చింతల భాస్కర్‌రావు, శ్రీనివాస్ రవి, అనుదీప్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

13 నుంచి దూరవిద్య బీఎల్ఐసీ పరీక్షలు

కేయూ క్యాంపస్, జూలై 24 : కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రం బీఎల్ఐఎస్సీ మొదటి సెమిస్టర్ పరీక్షలు ఆగస్టు13 నుంచి జరుగుతాయని కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ శ్రీరామోజు నరసింహాచారి, ఎస్డీఎల్‌సీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎన్.నరేందర్‌లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 13, 16, 19, 21 తేదీల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. కేయూ క్యాంపస్‌లోని బీఈడీ కళాశాల, కోఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే ఎస్డీఎల్‌సీఈ బీఎల్ ఐఎస్సీ ఇయర్‌వైజ్ ఓల్డ్ అభ్యర్థులకు ఆగస్టు 13, 16, 19, 21, 23, 27, 29 తేదీల్లో మధ్యాహ్నం 2 గంటల సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు.

27న విద్యుత్ పోల్ క్లైంబింగ్ పరీక్ష

హనుమకొండ టౌన్, జూలై 24 : హై కోర్టు ఆదేశానుసారం ఉమ్మడి వరంగల్‌లో జూనియన్ లైన్‌మెన్‌కు అర్హులైన అభ్యర్థులకు ఈ నెల 27న ములుగు రోడ్డులోని ఉత్తర విద్యుత్ శిక్షణ సంస్థ (ఎన్‌పిటిఐ)లో ఉదయం 9 గంటలకు విద్యుత్ పోల్ క్లైంబింగ్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు హనుమకొండ ఎస్ఈ కె. వెంకటరమణ తెలిపారు. అభ్యర్థులకు ఇప్పటికే వ్యక్తిగతంగా సమాచారం ఇవ్వడం జరిగిందని, అభ్యర్థుల జాబితాను హనుమకొండ సర్కిల్ ఆఫీస్‌లో సైతం అందుబాటులో ఉందన్నారు.

13 మంది ఏఎస్ఐలు బదిలీ

- 44 మంది కానిస్టేబుళ్లకూ స్థానచలనం

వరంగల్ క్రైం, జూలై 24 : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్‌లలో విధులు నిర్వహిస్తున్న 13 మంది ఏఎస్ఐలు, 4 కానిస్టేబుళ్లు, 40 మంది హెడ్ కానిస్టేబుళ్లు బదిలీ అయ్యారు. బుధవారం కౌన్సెలింగ్ పద్ధతిలో ఆయా పోలీస్ స్టేషన్‌లకు కేటాయిస్తూ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు.

రేపు, ఎల్లుండి భద్రాద్రి జోన్ స్టాఫ్‌నర్సుల బదిలీల కౌన్సెలింగ్

గిర్మాజిపేట, జూలై 24 : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సాధారణ బదిలీల్లో భాగంగా సీనియారిటీ జాబితాలో అక్రమాలు జరిగాయన్న కారణంగా వాయిదాపడిన స్టాఫ్ నర్సుల బదిలీల కౌన్సెలింగ్ బుధవారం నుంచి ప్రారంభమైంది. తొలిరోజైన బుధవారం జోన్ 1 (కాళేశ్వరం) కౌన్సెలింగ్ ఉదయం 9 గంటలకు, జోన్ 2(బాసర) కౌన్సెలింగ్ మధ్యాహ్నం 1 గంటకు హైదరాబాద్ వెంగళరావునగర్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వేల్ఫేర్ (ఐహెచ్ఎఫ్‌డబ్ల్యూ)లో జరిగింది. ఇక జోన్ 4 (భద్రాద్రి) పరిధిలోని వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన స్టాఫ్‌నర్సులకు 26, 27 తేదీల్లో నారాయణగూడాలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం) కౌన్సెలింగ్ జరగనుంది. ఇందులో భాగంగా బదిలీ జాబితాలోని సీరియల్ నెంబర్ 1 నుంచి 125 వరకు 26వతేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు, సీరియల్ నెంబర్ 126 నుంచి 250 వరకు మధ్యాహ్నం 1 గంటకు కౌన్సెలింగ్ జరుగుతుందని ప్రజారోగ్యశాఖ విడుదల చేసిన షెడ్యూల్‌లో పేర్కొంది. మరుసటి రోజు శనివారం ఉదయం 9 గంటలకు సీరియల్ నెంబర్ 251 నుంచి 375 వరకు, మధ్యాహ్నం 1 గంటకు సీరియల్ నెంబర్ 376 నుంచి చివరి నెంబర్ వరకు కౌన్సెలింగ్ ఉంటుందని వెల్లడించింది. అలాగే మల్టీజోన్ 1 హెడ్‌నర్సుల కౌన్సెలింగ్ 30వ తేదీ ఉదయం 9గంటలకు మల్టీజోన్ 2 హెడ్‌నర్సులకు, మధ్యాహ్నం 1 గంటకు నారాయణగూడలోని ఐపీఎంలో కౌన్సెలింగ్ జరగనుంది.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

● కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : గర్భస్థలింగ శిశు నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ హెచ్చరించారు. కలెక్టర్ కార్యాలయంలో పీసీఅండ్‌పీఎన్‌డీటీ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా దరఖాస్తు చేసుకున్న స్కానింగ్, ఇమేజింగ్ సెంటర్‌లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం. కమిటీ సభ్యుల పరిశీలన తనిఖీ అనంతరం మంజూరు చేయాలని చెప్పారు. ఆయా సెంటర్లలో అర్హత కలిగిన రెడియాలజిస్టులు, లేడీ అటెండెన్స్, విశ్రాంతి ప్రదేశం, టాయిలెట్స్ తదితర సౌకర్యాలు, ప్రభుత్వం సూచించిన చెక్‌లిస్టు ప్రకారం ఉన్న తర్వాతనే అను మతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అవసరం లేకున్నా స్కానింగ్‌లు చేస్తే వారిపై ప్రత్యేక నిఘా పెట్టి చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలో ఉన్న 32 స్కానింగ్ సెంటర్లను కమిటీ సభ్యులు తరుచుగా తనిఖీలు నిర్వహిస్తూ వివరాలు తెలుసుకోవాలన్నారు. జిల్లాలోని నాలుగు పురపాలక సంఘాలు, ఏజెన్సీలు, అన్ని మండలాల్లో ప్రజలకు అవగాహన కలిగి విధంగా కళాజాతల ద్వారా ప్రచారం చేయాలన్నారు. అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో, డీఎంఅండ్‌హెచ్‌వో కళావతిబాయి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బిందు, ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు పాల్గొన్నారు.

ఎస్సీ నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జూలై24 : జిల్లాలోని నిరుద్యోగులైన దళిత యువతీ, యువకులకు సివిల్స్ సర్వీస్ పోటీ పరీక్షల (ప్రిలిమ్స్, మెయిన్స్) ఉచిత శిక్షణ కోసం అర్హులైన అభ్యర్థులు ఈనెల 31లోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఇన్‌చార్జ్ షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి నర్మద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ షెడ్యూల్ కులాల స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత శిక్షణకు www.tsstudycircle.co.in ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆగస్టు 7న హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష 11న ఉంటుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని ఎస్సీ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిజాం చెరువు మత్తడిపై బస్తాలు వేయడంతో మునుగుతున్న స్థలాలు

● తెలంగాణ ముస్లిం సంఘాల జేఏసీ నేత అహ్మద్‌ఖాన్

మహబూబాబాద్ టౌన్, జూలై 24 : మహబూబాబాద్ నిజాం చెరువు మత్తడిపై కొంతమంది వ్యక్తులు ఇసుకబస్తాలు వేసి, ఎత్తును పెంచడంతో పట్టాభూములు, ఇంటి స్థలాలు మునిగిపోతున్నాయని తెలంగాణ ముస్లిం సంఘాల జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అహ్మద్‌ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు వ్యక్తులు కావాలని చెరువు మత్తడిపై అక్రమంగా ఇసుక బస్తాలు వేసి అవి కనపడకుండా గుర్రపు డెక్కలతో కప్పి ఉంచారని ఆరోపించారు. దీంతో ముస్లింలకు సంబంధించిన పట్టాభూములు మునిగిపోతున్నా యని వాపోయారు. ఈ విషయంపై నీటిపారుదల శాఖ అధికారులకు తెలియజేశామని పేర్కొన్నారు. అక్రమంగా ఇసుక బస్తాలు వేసిన వ్యక్తులను గుర్తించి, కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు.

'రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి'

మహబూబాబాద్ అగ్రికల్చర్, జూలై 24 : కొత్తగా రైతుబీమా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని మహబూబాబాద్ మండల వ్యవసాయాధికారి ఎస్.తిరుపతి రెడ్డి రైతులను కోరారు. ధరణి పోర్టల్ 28 జూన్ 2024 తేదీలోపు పట్టా చేసుకున్న రైతులు అర్హులని తెలిపారు. రైతులు 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వరకు కలిగి ఉండాలని, వయస్సు పక్కా ఆధార్‌కార్డు ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతే స్వయంగా ఏఈవో వద్ద కానీ, ఏవో వద్ద కానీ నామినేషన్ ఫారం మీద సంతకం చేసి భూమి పట్టా పుస్తకం, ఆధార్‌కార్డు, నామినీ ఆధార్‌కార్డులను సమర్పించాలని కోరారు. ఇప్పుడు బీమా చేసుకోకపోతే వచ్చే సంవత్సరం వరకు బీమా చేసుకునే అవకాశం ఉండదని చెప్పారు. ఆగస్టు 5 లోపు దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచించారు.

జిల్లాలో మళ్లీ ముసురు

మహబూబాబాద్ అగ్రికల్చర్, జూలై 24 : జిల్లాలో మంగళవారం రాత్రి నుంచి ముసురు మళ్లీ అలుముకుంది. బుధవారం ఉదయం 8.30 గంటల వరకు 76.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కొత్తగూడలో 10.2, గంగారంలో 10.0, బయ్యారంలో 2.6, గార్లలో 2.0, డోర్నకల్‌లో 1.9, కురవిలో 1.9, మహబూబాబాద్‌లో 2.7, గూడూరులో 7.7, కేసముద్రంలో 2.0, నెల్లికుదురులో 4.8, నర్సింహులపేటలో 4.0, చిన్నగూడూరులో 6.1, మరిపెడలో 2.4, దంతాలపల్లిలో 2.1, తొర్రూరులో 4.6, పెద్దవంగరలో 1.6, సిరోలులో 3.3, ఇనుగుర్తిలో 4.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, మొత్తం జిల్లాలో 76.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లా సగటున 4.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

దామరవంచ గురుకుల ప్రిన్సిపాల్‌గా హేమనాయక్



గూడూరు, జూలై 24 : దామరవంచ గిరిజన బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌గా భూక్య హేమనాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో కొత్తగూడ ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్‌గా పనిచేశారు. పదోన్నతిపై దామరవంచ గిరిజన బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురుకుల ఉపాధ్యాయులు ఆయన్ను ఘనంగా సన్మానించారు.

బీఆర్‌ఎస్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం

● మునిసిపల్ చైర్మన్ రాంమోహన్‌రెడ్డి

● జిల్లాలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ టౌన్, జూలై 24 : బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని స్థానిక మునిసిపల్ చైర్మన పాల్వాయి రాంమోహన్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో బుధవారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ జన్మదినోత్సవాన్ని నిర్వహించారు. ఆయన జన్మదిన కేక్ కట్ చేసి, కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, యాళ్ల మురళీధర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, నాయిని రంజిత్, ముత్యం వెంకన్న, తేళ్ల శ్రీనివాస్, షేక్. మహబూబ్‌పాషా, బోనగిరి గంగాధర్, సుధగాని మురళి, పల్లా రాంచంద్రారెడ్డి, లూనావత్ అశోక్‌నాయక్, గోగుల రాజు, కర్పూరపు గోపి, మార్నేని రఘు, కిరణ్, అంబాల శివ, జానీ, రాజు, డౌలాగర్ శంకర్, సంతోష్, బాబా, రాంబాబు పాల్గొన్నారు.



తొర్రూరు బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలో మాజీ మంత్రి దయాకర్‌రావు

వివిధ మండలాల్లో..

● తొర్రూరు బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై కేటీఆర్ జన్మదిన కేక్ కట్‌చేసి వేడుకలు ప్రారంభించారు. నాయకులు సీతారాములు, మంగళంపల్లి శ్రీనివాస్, ప్రదీప్ రెడ్డి, కుర్ర శ్రీను, రాయిశెట్టి వెంకన్న పాల్గొన్నారు.

● బయ్యారంలో నిర్వహించిన కేటీఆర్ జన్మదిన వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అంగోతు బిందు కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు సత్యనారాయణ, జగన్, లక్ష్మణ్‌నాయక్, శ్రీను, నరేష్, గణేష్ పాల్గొన్నారు.

● గూడూరు మండల కేంద్రంలో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన కేక్‌ను మండల అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అరె వీరన్న, బోడ కిషన్, నూకల సురేందర్, ఎండీ రహీంపాషా, విజయ్, చీదురు వెంకన్న, ఎదునూరి వెంకన్న, బోడ ఎల్లయ్య, అశోక్, నాగరాజు, స్టాలిన్, రామన్న పాల్గొన్నారు.

● పెద్దవంగరలోని బీఆర్‌ఎస్ మండల కార్యాలయంలో కేటీఆర్ జన్మదినోత్సవ వేడుకలను నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, రామచంద్రయ్యశర్మ, శ్రీరాంసంజయ్, సుధీర్, వెంకన్న, రాము, బాలునాయక్, యాకన్న, అనుదీప్, రవి, చంద్రబోస్, శ్రీను, సమ్మయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్సీలు

మహబూబాబాద్, జూలై24 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్‌ను ఎమ్మెల్సీలు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, సత్యవతిరాథోడ్ బుధవారం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీలు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.



కేటీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీలు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, సత్యవతిరాథోడ్

ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్, జూలై 24 : రైతులు ఆయిల్‌పామ్ తోటలను సాగుచేసేందుకు దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయాధికారి అభిమన్యుడు, జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న రైతులను కోరారు. కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశాల మేరకు బుధవారం తొర్రూరు మండలం హరిపిరాలలో ఆయిల్‌పామ్ నర్సరీలో ఆయిల్‌ఫెడ్ సిబ్బంది, ఉద్యాన, వ్యవసాయాధికారులతో ఆయిల్‌పామ్ సాగు ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట మార్పిడి చేసి ఆయిల్‌పాం సాగు చేసుకోవాలని సూచించారు. ఆయిల్‌పామ్ తోటల్లో అంతర్ పంటలుగా వివిధ పంటలు సాగుచేసుకోవచ్చని, తద్వారా అధికంగా ఆదాయం పొందవచ్చని చెప్పారు. ఈ ఆయిల్‌పామ్ తోటలకు రూ.50,918 రాయితీలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారులు రాకేష్, అనితశ్రీ, మురళీమోహన్, రామకృష్ణ, రాములు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమానికి పనిచేస్తున్న కేంద్రం

● పార్టీ మండల అధ్యక్షుడు పొదిల నర్సింహారెడ్డి



ఎస్సై మురళీధర్‌రాజ్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

కేసముద్రం, జూలై 23 : పేద బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పొదిల నర్సింహారెడ్డి అన్నారు. కేసముద్రం విలేజిలో బుధవారం పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నిస్థానాల్లో పార్టీ తరపున పోటీ చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా విధుల్లో చేరిన ఎస్సై మురళీధర్‌రాజ్‌ను పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించారు. జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రండం వెంకన్న, వేముల కొమ్మాల్‌రెడ్డి, గాంతి వెంకటరెడ్డి, బోగోజు నాగేశ్వరాచారి, బోనగిరి ఉపేందర్, లెంకలపల్లి శ్రీనివాస్, మల్యాల రాములు, ఉప్పు నూతల రమేష్, సింగంశెట్టి మధుకర్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

బయ్యారం, జూలై 24 : ఇటీవల అనారోగ్యానికి గురై మెరుగైన చికిత్స చేయించుకున్న పలువురు లబ్ధిదారుల కుటుంబాలకు బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బిందు చేతుల మీదిగా రూ.1.07 లక్షల విలువ గల చెక్కులను నలుగురు లబ్ధిదారు కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో సత్యనారాయణ, శ్రీనివాస్, జగన్, లక్ష్మణ్‌నాయక్, సంపత్, గణేష్, నరేష్, చంటి, ప్రసాద్, సాగర్, తారచంద్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి : డీఈ

కొత్తగూడ, జూలై 24 : ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని డీఈ విజయ్ సూచించారు. కొత్తగూడలోని సబ్‌స్టేషన్‌ను ట్రాన్స్‌కో డీఈ బుధవారం తనిఖీ చేశారు. పరిశీలించారు. రికార్డ్స్ ను పరిశీలించారు. సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యుత్ సమస్యలను సకాలంలో పరిష్కరించాలన్నారు. జేఎల్‌ఎంలకు సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో ఏడీఈ కవిత, ఏఏఈ రమేష్, ఏఈ సురేష్, సబ్ ఇంజనీర్ అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

మరిపెడ ఎంపీడీవోగా విజయ



మరిపెడ, జూలై 24 : ఎంపీడీవోగా పి.విజయ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన జి.రేవతి లాంగ్‌లీవ్ పెట్టి అమెరికాకు వెళ్లారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న ఆమెను ఇక్కడికి బదిలీ చేశారు. ఎంపీడీవో బాధ్యతలు చేపట్టిన విజయను మరిపెడ మండల్ పరిషత్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా పూర్ణచందర్

తొర్రూరు, జూలై 24 : తొర్రూరు మండల పరిషత్ ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా వై. పూర్ణచందర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో సిలార్ సాహెబ్ ఖమ్మం జిల్లాకు బదిలీ కావడంతో మరిపెడ ఎంపీవోగా పనిచేస్తున్న పూర్ణచందర్ తొర్రూరు ఎంపీవోగా రాగా, ఎంపీడీవో బదిలీపై వెళ్లడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన పూర్ణచందర్‌ను కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

విధుల్లో చేరిన జీపీ కార్యదర్శులు

దంతాలపల్లి, జూలై 24 : బదిలీపై వచ్చిన ఆరుగురు పంచాయతీ కార్యదర్శులు బుధవారం ఆయా గ్రామాల్లో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వివేక్రమ్ మాట్లాడుతూ దంతాలపల్లికి ఏశబోయిన వెంకన్న, రామవరానికి సిరబోయిన శ్రీనువాస్, దొనకొండకు టి.అజయ్, పెద్దముప్పారం గ్రామానికి కె.వెంకన్న, నిదానపురానికి జి.మురళి, గున్నేపల్లి గ్రామానికి ఎం.మధు కార్యదర్శులుగా విధులు నిర్వర్తిస్తారన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

మరిపెడ రూరల్, జూలై 24 : అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం నీలికుర్తిలో ఆయన మాట్లాడారు. ఆరేళ్ల నుంచి తెల్లరేషన్ కార్డులు అర్హులైన వారికి మంజూరు చేయకుండా ఉండడంతో అనేక సంక్షేమ పథకాలు అందకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఇంటి స్థలాలతోపాటు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయాలన్నారు. సీపీఐ మండల సహాయ కార్యదర్శి అబ్దుల్ రషీద్, యాకన్న, అంజి, దయాకర్, నారాయణ పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

పెద్దవంగర, జూలై 24 : నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఉపేందర్‌ను కాంగ్రెస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా గ్రామాల్లో పోలీసు సిబ్బంది గస్తీ నిర్వహించాలని కోరారు. అక్రమ వ్యాపారాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సైని కలిసిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షుడు రంగు మురళీగౌడ్, వెంకన్న, సతీష్, వేణు, ఆంజయ్య, వీరారెడ్డి, రాము తదితరులు ఉన్నారు.

ఎస్పీని కలిసిన ఎస్సై కుశకుమార్

కొత్తగూడ, జూలై 24 : నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కుశకుమార్ బుధవారం మహబూబాబాద్‌లో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

స్వీయ నియంత్రణతోనే ప్రమాదాల నివారణ : డీఎం



మాట్లాడుతున్న డీఎం పద్మావతి

తొర్రూరు, జూలై 24 : డ్రైవర్లు స్వీయ నియంత్రణతో ప్రమాదాలను నియంత్రించవచ్చని తొర్రూరు ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి, ఎస్సై జి.ఉపేందర్ అన్నారు. బుధవారం ఆర్టీసీ డిపో ఆవరణలో ప్రమాదరహిత వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్లక్ష్యపు డ్రైవింగ్ వలన ప్రమాదాలు చోటు చేసుకుంటాయని, వర్షాకాలంలో వేగ నియంత్రణ చాలాముఖ్యం అన్నారు. మూలమలుపుల వద్ద ఓవర్ టేకింగ్ చేయవద్దని, ప్రమాదాల నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యతని తెలిపారు. ఎంఎఫ్ విజయ్‌కుమార్, ఎస్‌టీఐ రజిత, ఆర్.ఎస్.కుమార్, మల్లయ్య, కె.వి.రెడ్డి, ఆర్టీసీ అధికారులు ఉన్నారు.

ఆదివాసీల అభివృద్ధిలో అలసత్వం వీడాలి



మాట్లాడుతున్న ఆగబోయిన రవి

కొత్తగూడ, జూలై24: ఆదివాసీల అభివృద్ధి చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వం వీడాలని తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో రవి మాట్లాడారు. ఆదివాసీలను అభివృద్ధి చేయడంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అలసత్వ ధోరణితో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో నాయకులు అల్లెం జంపయ్య, సిద్ధబోయిన ఉపేందర్, పుల్సం మునేష్, పినబోయిన యాకయ్య, వజ్జ శ్రవణ్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Classifieds

Wanted / Real Estate / Health / Beautician / Jobs / For Sale

WANTED
★ Good Communication Skills, Computer Knowledge కలిగిన Pharm D, B Pharmacy, Nursing & Graduates Resume తీసుకొని శ్రీనివాస పీడాకిల్ హాస్పటల్‌ను సంప్రదించండి. AJW-199003

WANTED
★ Wanted Full time EVS Lady Teacher మరియు లేడీ వంటమనిషి, లేడీ వార్డెన్ హాస్టల్‌లో ఉండుటకు కావలెను. సం.ప్ర: 9963203554 AJW-188443

సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు సూపర్‌వైజర్స్ కావలెను. 8గం॥, 12గం॥ల డ్యూటీలు కలవు. జీతం : 10,000– 16000. సం.ప్ర: 8688072125 AJW-188438

CHANGE OF NAME
★ I, MOHD KHAJA MOIZUDDIN (Old Name), H.No.7-7-12, Kapuwada, Hanumakonda Town & Dist-506001.T.S., have Changed my name as KHAJA MOIZUDDIN (New Name) S/o. KHAJA QUTUBUDDIN for all purpose. AJW-5715

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

PLOTS FOR SALE
★ పరకాల మున్సిపాలిటీలో, మల్లారెడ్డిపల్లి స్ట్రీట్‌లో 160, 300చ:గ:ల ప్లాట్స్ అమ్మబడును. పతంజలి ఆయుర్వేద వైద్యాలయం దగ్గర. సం.ప్ర: 6300938052 AJW-0408

TO-LET
★ HNK ఖిల్లారు మెయిన్ రోడ్ GMR గార్డెన్ ప్రక్కన సెల్లార్ + గ్రౌండ్ + 1st మరియు 2nd ఫ్లోర్స్ గల బిల్డింగ్ కిరాయికి ఇవ్వబడును. కాలేజీలకు, స్కూల్సుకు అనుకూలంగా ఉండును. సం.ప్ర: 9849141411, 9849820345 AJW-188310

TO-LET
★ రంగశాయిపేట వాటర్ ట్యాంకు ఎదురుగా 1000 చ:గ:లలో నిర్మించిన RCC స్లాబ్ కిరాయికి ఇవ్వబడును. సం.ప్ర: 8008341233 AJW-188374

ఫంక్షన్ హాల్ అమ్మబడును
★ ఖాజీపేట, విష్ణుపురిలో గల 490 చ:గ:లలో నిర్మించబడిన మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న మినీ ఫంక్షన్ హాల్ అవసర నిమిత్తం అతి తక్కువ ధరలో అమ్మబడును. సం.ప్ర: 8106016221 AJW-188375

ఉచిత అప్రెంటీషిప్ అడ్మిషన్లు కలవు
★ M.P.H.W (F) and (M.L.T). పూర్తి చేసిన వారికి అప్రెంటిషిప్ సౌకర్యము కలదు. సం.ప్ర: 9177631014 AJ W-188441

అడ్మిషన్లకై సంప్రదించండి
★ M.P.H.W (నర్సింగ్) (M/F), 2) ల్యాబ్ టెక్నీషియన్, 3) ఆపరేషన్, అనస్థీషియా టెక్నీషియన్, 4) ఆప్తాల్మిక్, ఆప్టోమెట్రీ, రేడియోగ్రఫీ. విద్యార్హత : SSC, Inter డిగ్రీపాస్ మరియు ఫెయిల్. సం.ప్ర: 9177631014 AJ W-188436

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

రోజూవానే..

(5వ పేజీ తరువాయి)

సాధారణ వర్షపాతం ఉండగా, 3476.6 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. ఇప్పటికీ సాధారణ వర్షపాతమే నమోదైంది. భారీ వర్షాలు కురియాలని రైతులు పలు మండలాల్లో వానదేవుడికి పూజలు చేస్తున్నారు.

వర్షాలు వస్తాయని వరిమడి తయారు చేస్తున్నా..

ఆకుల రాజు, రైతు, ఉగ్గంపల్లి, చిన్నగూడూరు



ఉగ్గంపల్లి చెరువు కింద రెండెకరాల్లో వరి వేయడానికి పొలంలో నీళ్లు నింపి మడులు తయారు చేసుకుంటున్నా. ఇప్పటి వరకు చిన్నపాటి వర్షాలే తప్ప భారీ వర్షాల జాడ లేదు. ఈ ఖరీఫ్‌లో వర్షాలు పడతాయో! లేదో? పంటలు పండుతాయో.. లేదో! భారీ వర్షాలు కురియాలని వానదేవుడిని వేడుకుంటున్నా.

జాతి వైరం మరిచి.. పిల్లిపిల్లకు పాలు ఇస్తున్న శునకం



నేరడలో పిల్లి పిల్లకు పాలు ఇస్తున్న శునకం

కురవి, జూలై 24 : పిల్లి, కుక్క ఒకదానికి మరొకటి ఎదురుపడితేనే కస్సు.బుస్సులాడుకుంటాయి. అటువంటిది తల్లిపిల్లి మరణించిన పిల్లకు పాలిస్తూ ఆశ్చర్యపరుస్తుంది ఓ శునకం. నేరడలో చోటు చేసుకుంది ఈ అపూర్వ దృశ్యం. తల్లిపిల్లి మృతి చెందడంతో పిల్లిపిల్లను నేరడ గ్రామానికి చెందిన సామేలు-లలిత దంపతులు తన ఇంటికి తీసుకువెళ్లారు. వారు పెంచుకుంటున్న ఉమారాణి అనే శునకం (కుక్క) పిల్లి పిల్లను అక్కున చేర్చుకుంది. తన పాలను పిల్లికి ఇస్తూ తల్లిలేని లోటును తీరుస్తుంది.

చిలుక్కొయ్యలపాడుకు బస్సు

డోర్నకల్, జూలై 24 : చిలుక్కొయ్యలపాడు మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణభాను చొరవతో గ్రామానికి అధికారులు బస్సు సౌకర్యం కల్పించారు. చిలుకోడులో ఉన్న మోడల్‌స్కూల్లో సీరోలు మండలం చిలుక్కొయలపాడుకు చెందిన 40 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. చిలుక్కొయలపాడుకు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు పాఠశాలకు వచ్చేందుకు ప్రతిరోజు నాలుగు కిలోమీటర్లు నడిచి మన్నెగూడెంకు చేరుకుని అక్కడ్నుంచి బస్సు ద్వార పాఠశాలకు వస్తూ ఇబ్బందులు పడుతుండేవారు. ఈ విషయం గుర్తించిన మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణభాను చొరవతో ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆర్టీసీ అధికారులు పాఠశాల వేళల్లో చిలుక్కొయలపాడు వరకు బస్సు సౌకర్యం కల్పించారు. బుధవారం చిలుక్కొయలపాడుకు ఆర్టీసీ రావడంతో గ్రామస్తులు బస్సు వద్ద కొబ్బరికాయలు కొట్టి ఆనందం వ్యక్తం చేసి ప్రిన్సిపల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల పరిశీలన

పెద్దవంగర, జూలై 24 : పలు గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఎస్సారెస్పీ డీఈ పూర్ణచందర్, తహసీల్దార్, ఎంపీడీవో వేణుమాధవ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఇళ్ల వివరాలను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. ఏఈలు స్వాతి, లక్ష్మి పాల్గొన్నారు.

● చిన్నగూడూరు : గుండంరాజుపల్లి, పగిడిపల్లి, చిన్నగూడూరు, ఉగ్గంపల్లి, జయ్యారం లబ్ధిదారులకు మంజూరైన 633 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎంపీడీవో రామారావు, తహసీల్దార్ మహబూబ్ అలీ పరిశీలించారు.

'కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం'

మహబూబాబాద్ టౌన్, జూలై 24 : కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మోసం చేసిన మోదీ..కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం అంటూ ఫ్లెక్సీ ప్రదర్శించి, మాట్లాడారు. నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు కమ్మగాని కృష్ణమూర్తి, గుగులోతు రాములునాయక్, గుంజె హన్మంతు, బోడ వెంకన్న, యాకూబ్, రమేష్, జగన్, లింగయ్య పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం..

కేంద్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపుపై తెలంగాణ రాష్ట్రం, ఉమ్మడి వరంగల్, మానుకోట జిల్లాలపై బీజేపీ సర్కార్ వివక్షను నిరసిస్తూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బి.విజయసారథి మాట్లాడారు.



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారంటూ ఫ్లెక్సీ ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, పెరుగుకుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, సాంబలక్ష్మి, వెంకన్న, రవి, శ్రావణ్, రవీందర్, అశోక్, చిరంజీవి, చిదిరాల జ్ఞానేశ్వర్, మంద శంకర్, పద్మ, శ్రీనాథ్, రవిచంద్రబోసు, సత్యం, నక్క నాగార్జున, కుమార్, గౌస్, బాలాజీ, వికాస్ పాల్గొన్నారు.

● కేసముద్రం : కేంద్రం విడుదల చేసిన బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని నిరసిస్తూ కేసముద్రం అంబేద్కర్ సెంటర్‌లో బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ మాట్లాడారు. దాసరి లింగస్వామి, దళ్వాయి కిషన్‌రావు, బైశెట్టి భాస్కర్, జన్ను రాజేందర్, జూకంటి రవి, బండి ఐలయ్య పాల్గొన్నారు.

● గార్ల : తెలంగాణకు అభివృద్ధి నిధులు కేటాయించక పోవడాన్ని నిరసిస్తూ సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సెంటర్‌లో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసిన నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, మాగం లోకేశ్, పోతుల నర్సింహారావు, భీమడు, రమేష్, భీమ్లా, పిచ్చయ్య, నాగరాజు, యశ్వంత్ పాల్గొన్నారు.

● తొర్రూరు : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారంటూ సీపీఐ ఆధ్వర్యంలో గాంధీ సెంటర్‌లో బడ్జెట్ పత్రాలను తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఓమ భిక్షపతి, మండల కార్యదర్శి బందు మహేందర్, నాయకులు కిరణ్, లక్ష్మణ్, వెంకన్న, యాకయ్య, చంద్రయ్య, వీరన్న, మల్లేష్ పాల్గొన్నారు.

అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలే

● వసూలు చేసిన డబ్బులు తిరిగి రైతులకు ఇవ్వాల్సిందే

● డీసీసీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కృష్ణమోహన్

● 'ఆంధ్రజ్యోతి' ఎఫెక్ట్

నర్సింహులపేట, జులై 24 : నర్సింహులపేట పీఏసీఎస్‌లో వసూళ్ల దందా.. సిబిల్‌స్కోర్, ఇతర ఖర్చుల పేరుతో రుణమాఫీ అయిన రైతుల నుంచి అక్రమ వసూళ్ల 'ఆంధ్రజ్యోతి' మినీలో బుధవారం ప్రచురితమైన కథనానికి ఉమ్మడి జిల్లా డీసీసీ బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కృష్ణమోహన్ స్పందించారు. గురువారం నర్సింహులపేటలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) భవనంను సందర్శించి రికార్డులు పరిశీలించారు. నర్సింహులపేట పీఏసీఎస్ పరిధిలో ఎంతమంది రైతులకు పంట రుణాలు మాఫీ అయ్యాయి, ఇప్పటివరకు ఎంత మంది రైతుల నుంచి వడ్డీ డబ్బులు వసూలు చేశారని కార్యదర్శి వెంకన్నను అడిగి తెలుసుకున్నారు. అక్రమ వసూళ్లపై అక్కడ ఉన్న రైతుల నుంచి ఆరాతీశారు. కొందరు రైతులకు ఫోన్‌చేసి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.2లక్షలలోపు పంట రుణాలు మాఫీ అయిన రైతులు డీసీసీ బ్యాంకు పరిధిలో ఎవరికీ అదనపు డబ్బులు ఇవ్వొద్దన్నారు. 2023 డిసెంబర్ 10 నుంచి ఇప్పటి వరకు మాత్రమే రైతుల నుంచి వడ్డీలు వసూలు చేయాలని, సిబిల్ స్కోర్, ఇతర ఖర్చుల కోసం రైతుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇదివరకు రైతుల నుంచి అదనపు వసూలు చేసిన డబ్బులను రైతులకు తిరిగి ఇవ్వాలని కార్యదర్శి, సిబ్బందిని ఆదేశించారు. రుణమాఫీ పారదర్శకంగా అమలు జరిగేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి వెంకన్న, యాకన్న, సిబ్బంది సురేష్, యాకూబ్, రైతులు ఉన్నారు.

'పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి'



భోజనాన్ని పరిశీలిస్తున్న వైద్యాధికారులు

తొర్రూరు, జూలై 24 : వర్షకాలం ప్రారంభమైన నేపథ్యంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో మురళీధర్ అన్నారు. బుధవారం పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మెనూ ప్రకారం భోజనం అందుతుందా అని అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షకాలంలో విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. తప్పనిసరిగా వేడి పదార్థాలనే భుజించాలని, వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలని, జ్వరం, దగ్గు, జలుబు వరసగా మూడు రోజులపాటు వస్తే ప్రభుత్వ ఆస్పత్రిని సంప్రదించాలన్నారు. 250 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మునిసిపాలిటీ ఆవరణలో కమిషనర్ శాంతికుమార్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సీజన్ వ్యాధులతో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండి అన్నిరకాల సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. వైద్యులు జ్వలిత, నందిని, కళాశాల ప్రిన్సిపాల్ రత్నమాల, వైద్య సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.